epaper : tmedia.net.in

GSTIN-NO:36FDKPS1308P1ZX, Regd. No. 100/20

# టి-మీడియా

T MEDIA

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్ : ఆదివారం - అక్టోబర్ 08-2023 పేజీలు : 3

## ఇజ్రాయెల్ పౌరుల్ని కాల్చి చంపుతున్న హమాస్ గ్రూప్



**టీ మీడియా, అక్టోబర్ 7, గాజా :**

గత కొన్నాళ్లుగా రష్యా - ఉక్రెయిన్ యుద్ధం కొనసాగుతోంది. ప్రపంచంలో ఈ యుద్ధం తర్వాత.. ఇప్పుడు ఇజ్రాయెల్- పాలస్తీనాల మధ్య యుద్ధ పరిస్థితులు నెలకొన్నాయి. శనివారం ఉదయం ఇజ్రాయెల్‌పై పాలస్తీనా మిలిటెంట్ల గ్రూపు మెరుపు దాడి చేసింది. కేవలం 20 నిమిషాల్లోనే ఐదు వేలకు పైగా రాకెట్లతో హమాస్ దాడికి పాల్పడింది. ఈ పరిణామంతో ఒక్కసారిగా ఇజ్రాయెల్ అట్టుడుకుతోంది. రాకెట్ దాడి అనంతరం హమాస్ గ్రూప్ వరుస దాడులకు దిగుతోంది. ఇజ్రాయెల్ వీధుల్లో హమాస్ మిలిటెంట్లు వాహనాల్లో తిరుగుతూ.. కనబడ్డ పౌరుల్ని తుపాకులతో కాల్చి చంపుతున్నారు. దక్షిణ ఇజ్రాయెల్‌లోని సెరాట్ ప్రాంతంలో కొందరు హమాస్ మిలిటెంట్లు వాహనంలో వెళ్తూ కాల్పులు జరుపుతున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ వీడియోను అంతర్జాతీయ మానవహక్కుల న్యాయవాది ఆర్సెన్ ఒస్ట్రోవ్‌స్కీ షేర్ చేశారు. హమాస్ మిలిటెంట్లు జరిపిన కాల్పుల్లో షార్ హనెగెవ్ రీజినల్ కౌన్సిల్ మేయర్ ఓఫిర్ లిబెస్టీన్ మరణించినట్లు ఇజ్రాయెల్ సైన్యం వెల్లడించింది. ప్రత్యేకించి జెరూసలేంలో ఇజ్రాయెల్ సైనికులను బందీగా చేసుకుని నేలపై లాక్కుంటూ వెళుతున్న దృశ్యాలు కూడా వైరల్ అవుతున్నాయి.

# ఫలించని అవిశ్రాంత ప్రయత్నం

## షర్మిల పార్టీ విలీనపు దారులన్నీ క్లోజ్..!

### చివరికి ఒంటరి పోరుకు



**టీ మీడియా, అక్టోబర్ 7, హైదరాబాద్:**

షర్మిల పార్టీని కాంగ్రెస్‌అసలు ఎందుకు విలీనం చేసుకోవాలి? విలీనంతో పాటు షర్మిల పెట్టిన డిమాండ్లను కాంగ్రెస్ హైకమాండ్ ఎందుకు అంగీకరించాలి? ఈ ప్రశ్న తనకు తాను వేసుకుంటే బాగుండేదని రాజకీయ విశ్లేషకులు ఇస్తున్న సలహా. వైఎస్ఆర్ తెలంగాణ పేరుతో పార్టీ పెట్టారు గానీ.. అసలు పార్టీ నిర్మాణం ఎక్కడ జరిగింది? గ్రామ స్థాయిలో పార్టీ నిర్మాణం జరగాలంటే దశాబ్దం పడుతుంది. పోనీ నాలుగైదు ఏళ్లైనా పడుతుందనుకుందాం. కనీసం నియోజకవర్గ స్థాయిలో అయినా ఆ నిర్మాణం కనిపించాలిగా..! అదీ జరగలేదు. షర్మిల రావడం రావడమే పాదయాత్రను నమ్ముకున్నారు. గతంలో యాత్ర చేసిన అనుభవం ఉండడంతో ఏ మహిళా చేయనంత సుదీర్ఘ పాదయాత్ర చేశారు. కాని, పార్టీ నడపడం అంటే యాత్ర మాత్రమే కాదు కదా. కొన్ని ఇష్యూలపై పోరాటం చేశారు కరెక్టే. కాని, ఆ పోరాటంలో ఫోకస్ అయింది షర్మిల తప్ప ఆమె పార్టీ కాదన్నది ముమ్మాటికీ నిజం. వైఎస్ఆర్ తెలంగాణ పార్టీలో లీడర్ అంటే ఒక్క షర్మిల మాత్రమే. పార్టీ నిర్మాణం జరక్కపోవడంతో అభ్యర్థులు కూడా ఫోకస్ కాలేదు. అలాంటప్పుడు షర్మిల పెట్టిన కండీషన్లకు ఎందుకని ఒప్పుకోవాలి, ఎందుకు విలీనం చేసుకోవాలి? కాంగ్రెస్ హైకమాండ్ దగ్గర ఇదే డిస్కషన్ జరిగిందంటున్నారు.షర్మిలలో రాజకీయ పరిణితి కూడా కనిపించలేదంటున్నారు పొలిటికల్ అనలిస్టులు. కష్టమో నష్టమో ముందు పార్టీని నడపాలి. ఎన్నికల్లో పోటీ చేయాలి. గెలుపో ఓటమో తరువాత సంగతి. అసలు పార్టీకి ఉన్న సత్తా ఏంటన్నది బయటపడుతుంది కదా. సీట్లు గెలవకపోయినా.. చూపించడానికి కనీసం ఓట్ షేర్ అయినా ఉంటుంది కదా. ఇవేమీ జరక్కుండానే పార్టీ విలీనం కోసం ప్రయత్నించడం అంటే.. ఫెయిల్యూర్‌ను అంగీకరించడం కాదా? ఏ ఒక్క ఎన్నికను ఫేస్ చేయకుండానే విలీన ప్రతిపాదన పెట్టారంటే.. పార్టీని నడపడం అంత ఈజీ కాదని షర్మిలకు అర్థమై ఉండాలి. 4వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసినా ఆ రేంజ్ రెస్పాన్స్ రాలేదని తెలుసుకుని ఉండాలి. లేదా ఆర్థిక వనరులైనా అడ్డం వచ్చి ఉండాలి. ఇవన్నీ పార్టీ అధ్యక్షురాలిగా తనకే అర్థమైపోతున్నప్పుడు.. రాజకీయాల్లో కాకలుతీరిన నేతలకు ఆమాత్రం అర్థం కాదా? విలీనం కోసం నాలుగు నెలలుగా వెంటపడుతున్నారంటే.. తెలంగాణలో ప్రభావం చూపించలేకపోయారు కాబట్టే పార్టీని కాంగ్రెస్‌లో కలిపేస్తున్నారని.. చూస్తున్నవాళ్లు అర్థం చేసుకోలేరా? అసలు విలీనం ఊసెత్తకుండా.. ఆ పాలేరుపై ఫోకస్ పెట్టినా బాగుండేదని అంటున్నారు. ఏమో గెలుపు అవకాశాలు ఉండేవేమో. కాని, ఇన్నాళ్లు విలీనం కోసం ప్రయత్నించి, ఇప్పుడు ఒంటరిగా పోటీ చేస్తున్నా.. పాలేరులో గెలిపించండి అంటే ప్రజలు ఆదరిస్తారా? దీన్నే రాజకీయ పరిణితి లోపించడం అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. పైగా పాదయాత్రలో సమస్యలపై గళం వినిపించాల్సిందిపోయి.. ఎమ్మెల్యేలపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని కూడా లెక్కలోకి తీసుకున్నట్టు తెలుస్తోంది. ఇక రాజన్నరాజ్యం తెస్తానన్న కాన్సెప్ట్ తెలంగాణలో ఎంత వరకు ఇంపాక్ట్ చూపిస్తుందో ఆలోచించకపోవడం కూడా మైనస్‌గానే చూస్తున్నారు. పార్టీని విలీనం చేస్తే ఇందిరమ్మ రాజ్యం, రాజీవ్ పేరునే పలకాలి తప్ప రాజన్నరాజ్యం అంటే కుదరదు. బహుశా ఈ అంశం కూడా విలీనానికి అడ్డొచ్చి ఉండాలి. షర్మిల పార్టీలో చేరితే నేతల మధ్య ఓ చీలిక తీసుకురావొచ్చన్న అనుమానాలను కేంద్ర నాయకత్వానికి కొందరు నేతలు చెప్పి ఉంటారని తెలుస్తోంది. పైగా కాంగ్రెస్ పార్టీకే డెడ్‌లైన్ పెట్టి.. పార్టీని కలిపేసుకుంటారా లేదా అనడం కూడా కరెక్ట్ కాదంటున్నారు. కారణాలు ఏవైతేనేం ఇప్పటికైతే విలీనం ఆగినట్టే. కాంగ్రెస్ అధిష్టానం నుంచి పిలుపువస్తే మళ్లీ ఆలోచిస్తారు. లేదంటే ఒంటరిపోరు తప్పదు. ఒంటరిపోరుపై ఒకట్రెండు రోజుల్లో నిర్ణయం తీసుకోబోతున్నారని, ప్రెస్‌మీట్ పెట్టబోతున్నారని టాక్ నడుస్తోంది. 9వ తేదీ నుంచి వైఎస్ఆర్‌టీపీ నుంచి పోటీ చేయాలనుకునే అభ్యర్థుల కోసం దరఖాస్తులను కూడా ఆహ్వానించాలనుకుంటున్నారు. సో, ఈలోపు జరగాల్సిన కార్యక్రమాలు పూర్తి చేస్తూ.. ఢిల్లీ నుంచి పిలుపు వస్తే ఆలోచిద్దాం అనే రీతిలో షర్మిల వ్యూహం సాగుతోంది.సరే.. ఇంతకీ విలీనం ఎందుకు ఆగి ఉంటుంది. ట్రబుల్ షూటర్ డీకే శివకుమార్ ద్వారా హైకమాండ్‌కు ప్రతిపాదనలు పంపినా పని అవలేదంటే.. ఏవో బలమైన కారణాలే ఉండి ఉండాలి. ఇందులో ప్రధానంగా కనిపిస్తున్నది షర్మిల మూలాలే. ఆమె సీమాంధ్రకు చెందిన వ్యక్తి కావడం, ఉద్యమ సమయంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి మాటలు, అప్పట్లో రాష్ట్ర విభజనకు వ్యతిరేకంగా షర్మిల చేసిన కామెంట్లు.. ఇవే విలీనానికి ప్రధాన అడ్డంకిగా మారాయంటున్నారు. 2018లో టీడీపీతో కాంగ్రెస్ జతకట్టినందుకు.. సెంటిమెంట్ అస్త్రం ఎలా ప్రయోగించారో అందరూ చూశారు. ఎన్నికల ముందు అలాంటి తప్పిదం చేయొద్దని హైకమాండ్‌కు రాష్ట్ర నాయకత్వం బలంగా చెప్పిందంటున్నారు. టీఆర్ఎస్ బీఆర్ఎస్‌గా మారినా.. ఆంధ్ర ప్రాంత నాయకులు తెలంగాణ రాజకీయాల్లో అడుగుపెట్టడాన్ని అధికార పార్టీ వ్యతిరేకిస్తోంది. అసలు కాంగ్రెస్ పార్టీలోనే ఆ వ్యతిరేకత కనిపించింది. వీహెచ్, రేణుకా చౌదరి లాంటి వాళ్లు షర్మిల రాకను ఆహ్వానించడం లేదు. వెళ్లి ఆంధ్రాలో రాజకీయాలు చేసుకోండని డైరెక్టుగానే చెప్పేశారు. సో, ఎట్టిపరిస్థితుల్లోనూ షర్మిల పార్టీ విలీనం వద్దే వద్దని రాష్ట్ర నాయకులు హైకమాండ్‌కు చెప్పి ఉంటారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదంలో సీఎం కేసీఆర్ కీలక పాత్ర

- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**టీ మీడియా, అక్టోబర్ 7, లండన్ :**

భారత దేశంలో మహిళా రిజర్వేషన్ల చట్టం వచ్చిన నేపథ్యంలో భవిష్యత్తులో మహిళలకు మంచి రోజులు వస్తాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. చట్టసభల్లోకి మరింత మంది మహిళలు ప్రవేశించడానికి మార్గం చూపే విప్లవాత్మక మహిళా రిజర్వేషన్ బిల్లును భారత్ ఆమోదించిందని తెలిపారు.

మిగతా 2లో..




## అభ్యర్థుల ఎంపికలో కాంగ్రెస్ తర్జనభర్జన

- సర్వేల మీద సర్వేలు
- ఎటూ తేల్చుకోలేకపోతున్న అధిష్టానం
- టికెట్ల ప్రకటన ఎప్పుడు?

**టీ మీడియా, అక్టోబర్ 7, హైదరాబాద్:**

కాంగ్రెస్ టికెట్ల ప్రకటన ఎప్పుడు..? హస్తం పార్టీ పెద్దలు చెప్పినట్లైతే ఇప్పటికే తొలి విడత జాబితా ప్రకటించి వారం గడిచిపోయేది! కానీ, ఇప్పటికీ అభ్యర్థుల జాబితా విడుదల చేసే దాఖలాలు దరిదాపుల్లో ఎక్కడా కనిపించడం లేదు. సెప్టెంబర్ లాస్ట్ వీక్ అన్నారు.. అక్టోబర్ ఫస్ట్ వీక్ అన్నారు. ఈ రెండు గడువులు పూర్తవడంతో ఇప్పుడు సెకెండ్ వీక్ అంటున్నారు..

మిగతా 2లో..

## సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రధాని యాక్షన్ ప్లాన్

- రెండు పథకాల అమలుపై సమీక్ష.



**టీ మీడియా, అక్టోబర్ 7, న్యూఢిల్లీ :**

పేద, మధ్య తరగతి వర్గాలకు సొంతిల్లు అనేది చిరకాల స్వప్నం.. ఆ కలను నెరవేర్చుకునేందుకు దశాబ్దాలుగా కష్టపడుతుంటారు. అయినా.. సమస్యలు, ఆర్థిక పరిస్థితులు అనుకూలించక తీవ్ర ఇబ్బందులు పడుతుంటారు.. చివరకు సొంత ఇంటి కల.. కలలాగే మిగిలిపోతుంది. ముఖ్యంగా పేద, మధ్య తరగతి వర్గాలకు సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంటోంది.

మిగతా 2లో..

## సీఎం కేసీఆర్ కోలుకుంటారు..?

- త్వరలోనే కార్యక్రమాల్లోకి



**టీ మీడియా, అక్టోబర్ 7, హైదరాబాద్:**

పది రోజులుగా కేసీఆర్ ఆరోగ్యంపై పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఆయన హెల్త్ పెద్దగా బాగోలేదని.. అందుకే బయటకే రావడం లేదంటూ అనేక రకాలుగా ప్రచారాలు జరుగుతున్నాయి. ఇంకొంతమంది అయితే ప్రగతిభవన్లో ఆసుపత్రి, మెడికల్ రూమ్ సెటప్ చేశారని కూడా మాట్లాడుకుంటున్నారు. అటు ప్రగతి భవన్ నుంచి కూడా అధికారికంగా ఎలాంటి సమాచారం లేదు. మరోవైపు ప్రజలంతా కేసిఆర్ ఆరోగ్యం పైన అప్డేట్ కోసం ఆసక్తితో ఎదురుచూస్తున్న పరిస్థితి.

మిగతా 2లో..

## అసమానతలు లేని అభివృద్ధి కావాలి

- యథేచ్ఛగా ఆస్తుల లూఠీ, నిధుల దోపిడీ
- ప్రజాశ్రేయస్సు కనిపించడం లేదు
- సామాన్యులకు తీరని అన్యాయం
- సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు



**టీ మీడియా, అక్టోబర్ 7,అమరావతి :**

పేదలకు న్యాయం జరగాలంటే అసమానతలు లేని అభివద్ధి కావాలని, రాష్ట్రంలో

మిగతా 2లో..



## కేసీఆర్ మెజార్టీ దేశ చరిత్రలో నిలవాలి

- పురపాలక శాఖ మంత్రి కేటీఆర్

**టీ మీడియా, అక్టోబర్ 7, కామారెడ్డి:**

రానున్న ఎన్నికల్లో కామారెడ్డి నియోజకవర్గం నుంచి సీఎం కేసీఆర్ గెలుపు మెజార్టీతో గెలిచి దేశ చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉండాలని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ చెప్పారు. శనివారం జిల్లా కేంద్రంలో జరిగిన బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కామారెడ్డి నియోజకవర్గాన్ని మరింత అభివద్ధి చేయాలన్న ఉద్దేశంతో కేసీఆర్ పోటీ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రం చూపు అంతా కామారెడ్డి పైనే ఉందన్నారు.ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతిపక్షాల మాటలు ఎవరూ నమ్మవద్దని ఆయన సూచించారు.

బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్నామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రోడ్డు భవనాల శాఖామంత్రి ప్రశాంత్ రెడ్డి, కామారెడ్డి ఎమ్మెల్యే గంప గోవర్ధన్, జహీరాబాద్ పార్లమెంటు సభ్యులు బీబీ పాటిల్, మున్సిపల్ చైర్ పర్సన్ జాహ్నవి, జిల్లా భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు ముజీబ్, పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణకు ... డీకే శివకుమార్

## నెల రోజులు ఇక్కడే బస..!

- వ్యూహాత్మక ప్రణాళికలను పర్యవేక్షించే అవకాశం



**టీ మీడియా, అక్టోబర్ 7, హైదరాబాద్:**

కాంగ్రెస్ పార్టీ నేత, కర్నాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ తెలంగాణకు వచ్చేస్తున్నారా? ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా 30, 40 రోజులు ఇక్కడే మకాం వేయనున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తుంది పొలిటికల్ సర్కిల్‌లో. తెలంగాణలో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ అడుగులు వేస్తుంది. కర్నాటకలో గెలుపుతో మాంచి జోష్‌లో ఉన్న కాంగ్రెస్.. అక్కడ విజయానికి కారణమైన డీకే శివకుమార్‌ను తెలంగాణలోనూ దింపే ప్రయత్నం చేస్తోంది. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించేందుకు కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ దాదాపు నెల రోజులపాటు హైదరాబాద్‌లో ఎన్నికల నిర్వహణ, వ్యూహాత్మక ప్రణాళికలను పర్యవేక్షించే అవకాశం ఉంది. పార్టీ ఎన్నికల నిర్వహణ ప్రక్రియను శివకుమార్ తన ఆధీనంలోకి తీసుకుంటారని, రాబోయే ఎన్నికల్లో విజయానికి రంగం సిద్ధం చేస్తారని కాంగ్రెస్‌లోని సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి.విశ్వసనీయ సమాచారం ప్రకారం, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఇటీవల బెంగళూరులో శివకుమార్‌ను కలిశారు. ఆయన్ను తెలంగాణకు ఆహ్వానించారు. తెలంగాణలో పార్టీ ప్రచారానికి రావాల్సిందిగా కోరారు. దీనిపై అంగీకరించిన కర్ణాటక డిప్యూటీ సీఎం డీకేఎస్.. హైదరాబాద్‌లో ఎక్కువ కాలం ఉండేందుకు వీలుగా బస ఏర్పాటు చేయాలని రేవంత్‌ను కోరినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. అయితే, డీకే రాక.. తెలంగాణ పాలిటిక్స్‌లో కాకపుట్టిస్తుంది.బూత్ లెవల్ కమిటీల నిర్వహణ, తెలంగాణలో కర్నాటక ఎన్నికల వ్యూహం అమలుపై చర్చించేందుకు కాంగ్రెస్ కీలక నేతలతో సమావేశమైన డీకేఎస్.. ఎన్నికల నోటిఫికేషన్ అనంతరం వెనుదిరిగాలని భావిస్తున్నారట. మరోవైపు శివ కుమార్ నెల రోజుల పాటు బస చేసేందుకు అనువైన నివాసం కోసం టీపీసీసీ ఆరా తీస్తోంది. హైదరాబాద్‌లో పర్యటిస్తున్న ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, నలుగురు ఏఐసీసీ కార్యదర్శులు ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో బస చేసేందుకు మొగ్గుచూపడంతో.. శివ కుమార్‌కు మరోచోట బస ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తున్నారని కాంగ్రెస్‌లో టాక్.టీపీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ నియామకంలో శివకుమార్ కీలక పాత్ర పోషించారని ఒక టాక్ ఉంది. ఇక కాంగ్రెస్‌లో తన పార్టీని విలీనం చేసే విషయమై వైఎస్ఆర్‌టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలతోనూ ఆయన మంతనాలు జరిపారు. విలీనం ఇంకా అధికారికంగా జరగనప్పటికీ, చర్చల వెనుక శివకుమార్ కీలకంగా ఉన్నారనేది వాస్తవం. తెలంగాణలో ఇతర పార్టీలకు చెందిన నేతలు ఎవరైనా కాంగ్రెస్ పార్టీలో చేరాలనుకుంటే.. ముందుగా డీకేని ప్రసన్నం చేసుకుంటున్నారు. ఇటీవలి పరిణామాలను ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వంటి కాంగ్రెస్‌లో చేరడానికి ముందు బెంగళూరు వెళ్లి డీకేఎస్‌తో మంతనాలు జరిపిన విషయం తెలిసిందే. ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధమైన మోత్కుపల్లి నర్సింహులు సైతం బెంగళూరు వెళ్లి డీకేని ప్రసన్నం చేసుకునే ప్రయత్నం చేశారు. ఈ విధంగా తెలంగాణ కాంగ్రెస్‌పై డీకే ప్రభావం గట్టిగానే ఉందని చెప్పుకోవచ్చు.గాంధీ కుటుంబం పట్ల ఆయనకున్న అచంచలమైన విధేయత, అనేక క్లిష్టమైన సమయాల్లో పార్టీకి అండగా నిలిచిన వైనం.. సమస్యలను పరిష్కరించే విధానం.. డీకే శికుమార్‌ను కాంగ్రెస్‌లో టాప్ లీడర్‌గా నిలబెట్టాయి. కర్నాటక రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన డీకేఎస్.. ఎన్ని సమస్యలు ఎదురైనా.. ఎదుర్కొని నిలబడి పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారు. అందుకే.. డీకేపై గాంధీ కుటుంబానికి కూడా ప్రగాఢ విశ్వాసం. ఇలాంటి శివకుమార్.. ఇప్పుడు తెలంగాణ ఫోకస్ పెట్టడం రాజకీయంగా మరింత ఇంట్రస్ట్ క్రియేట్ చేస్తోంది. విజయవంతమైన ఎన్నికల నిర్వహణ ట్రాక్ రికార్డ్ కలిగిన డీకేఎస్.. ఇప్పుడు తెలంగాణ కాంగ్రెస్‌ను ఎలా నడిపిస్తారనేది ఆసక్తిగా మారింది.



## అప్రమత్తంగా ఉండండి.. భద్రతా ప్రోటోకాల్స్ పాటించండి

- ఇజ్రాయిల్‌లోని భారతీయులకు సూచన

**టీ మీడియా, అక్టోబర్ 7, న్యూఢిల్లీ/జెరూసలేం:**

ఇజ్రాయిల్‌పై హమాస్ దాడి నేపథ్యంలో భారత్ అప్రమత్తమైంది. ఇజ్రాయిల్‌లోని భారత పౌరుల భద్రత కోసం విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పలు సూచనలు జారీ చేసింది. భారతీయులు అప్రమత్తంగా ఉండాలని, భద్రతా ప్రోటోకాల్స్‌ను పాటించాలని తెలిపింది. ఇజ్రాయిల్‌లోని భారత రాయబార కార్యాలయం ఈ మేరకు ఒక నోటీస్ జారీ చేసింది. 'ఇజ్రాయిల్‌లో ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ఆ దేశంలోని భారతీయ పౌరులందరూ అప్రమత్తంగా ఉండాలి. స్థానిక అధికారుల సలహా మేరకు భద్రతా ప్రోటోకాల్స్‌ను పాటించాలి. దయచేసి జాగ్రత్తగా ఉండండి. అనవసర కదలికలు నివారించండి. సెఫ్టీ షెల్టర్స్ వద్దకు వెళ్లండి. అదనపు సమాచారం కోసం ఇజ్రాయిల్ హోమ్ ఫ్రంట్ కమాండ్ వెబ్‌సైట్ లేదా వారి బ్రోచర్‌ను చూడండి' అని పేర్కొంది. అలాగే అత్యవసర పరిస్థితుల్లో ఇండియన్ ఎంబసీ హెల్ప్‌లైన్ నంబర్ 97235226748 లేదా cons1.telaviv@mea.gov.in ఇమెయిల్ ద్వారా సంప్రదించాలని ఇజ్రాయిల్‌లోని భారతీయ పౌరులను కోరింది. ఎలాంటి సహాయమైనా అందించేందుకు ఎంబసీ సిబ్బంది సిద్ధంగా ఉన్నారని పేర్కొంది. కాగా, శనివారం హమాస్ ఉగ్రవాదులు ఇజ్రాయెల్‌పై విరుచుకుపడ్డారు. గాజా నుంచి ఐదు వేల రాకెట్లు ప్రయోగించారు. ఇజ్రాయిల్‌లో ప్రజలు పదుల సంఖ్యలో మరణించగా వందల సంఖ్యలో గాయపడ్డారు. ఈ నేపథ్యంలో ఇజ్రాయిల్ అప్రమత్తమైంది. ఎయిర్ ఢిఫెన్స్ ద్వారా హమాస్ క్షిపణులను ఎదుర్కొన్నది. అలాగే హమాస్‌పై యుద్ధాన్ని ప్రకటించడంతోపాటు ఎదురుదాడి కోసం ఆపరేషన్ ఐరాన్ స్వార్డ్స్ చేపట్టింది.

# ఇజ్రాయెల్‌లో హమాస్ రాకెట్ దాడులు

- పలువురికి గాయాలు



**టీ మీడియా, అక్టోబర్ 7, జెరూసలెం :**
ఇజ్రాయెల్, పాలస్తీనాల్లో ఎన్నో రోజులుగా హింసాత్మక ఘర్షణలు చోటుచేసుకుంటున్న సంగతి తెలిసిందే. తాజాగా ఇజ్రాయెల్‌లో షబ్బత్ (వారంలోని ఏడవ రోజు అంటే శనివారం) సందర్భంగా పాలస్తీనా మిలిటెంట్ల గ్రూపు హమాస్ ఇజ్రాయెల్‌లో రాకెట్ దాడి చేసింది. ఇజ్రాయెల్ దేశవ్యాప్తంగా దాదాపు 5 వేలకు పైగా రాకెట్లతో హమాస్ దాడి చేసినట్లు తాజాగా ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. హమాస్ గ్రూప్ దాడితో గాజా పరిసర ప్రాంతాల్లో రాకెట్ల మోతతో ప్రజలు బెంబేలెత్తిపోయారు. దీంతో గాజా సరిహద్దు 80 కిలోమీటర్ల దూరంలో ఇజ్రాయెల్ ఎమర్జెన్సీని విధించింది. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్‌లో హమాస్ గ్రూప్‌కి చెందిన ఉగ్రవాదుల చొరబాటుపై ఆ దేశ రక్షణ దళాలు కూడా అప్రమత్తమయ్యాయి. ఈ రాకెట్ దాడి అనంతరం ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు త్వరలో భద్రతా దళాధిపుతల సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆయన కార్యాలయం తెలిపింది. తన చర్యలకు హమాస్ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని నెతన్యాహు ప్రభుత్వం హెచ్చరించింది. కాగా, గాజా స్ట్రిప్ నుంచి ఇజ్రాయెల్ భూభాగంలోకి అనేక మంది హమాస్ మిలిటెంట్లు చొరబడ్డారు. గాజా పరిసర ప్రాంతాల్లోని నివాసితులు తమ ఇళ్లలోనే ఉండమని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ ట్వీట్‌లో పేర్కొంది. పవిత్ర నగరమైన జెరూసలెంతో సహా ఇజ్రాయెల్ దేశవ్యాప్తంగా పలుచోట్ల రాకెట్ దాడి ప్రభావం పడింది. ఇక ఈ దాడి తామే చేసినట్లు హమాస్ గ్రూపు వెల్లడించింది. 'ఆపరేషన్ ఆల్-అక్సా ఫ్లడ్'ను ప్రారంభించినట్లు హమాస్ ప్రకటించింది. మొదటి సమ్మెలో భాగంగా 20 నిమిషాల్లో ఐదు వేల రాకెట్లను పేల్చినట్లు హమాస్ తెలిపింది. ఇజ్రాయెల్ ఆక్రమణ నేరాలను అంతం చేయాలని నిర్ణయించుకున్నట్లు ఈ సందర్భంగా హమాస్ గ్రూప్ పేర్కొంది. హమాస్ రాకెట్ దాడిలో ఇజ్రాయెల్‌కి చెందిన ఓ వృద్ధ మహిళ మృతి చెందింది. అలాగే 15 మంది గాయపడ్డారని అత్యవసర సేవల విభాగం తెలిపింది. ఈ రాకెట్ దాడి నేపథ్యంలో ఇజ్రాయెల్ పౌరులు షెల్టర్ల దగ్గర ఉండాలని, గాజా సమీపంలో ఉన్నవారు తమ ఇళ్లల్లోనే తలదాచుకోవాలని నెతన్యాహు ప్రభుత్వం పౌరుల్ని కోరింది.

# మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదంలో సీఎం కేసీఆర్ కీలక పాత్ర

- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**టీ మీడియా, అక్టోబర్ 7, లండన్ :**
ప్రస్తుతం భారత పార్లమెంటులో 78 మంది మహిళా ఎంపీలుగా ఉన్నారని, మహిళా రిజర్వేషన్లతో ఆ సంఖ్య 181కు చేరుతుందని చెప్పారు. లండన్‌లోని పబ్లిక్ పాలసీకి సంబంధించిన ప్రముఖ స్వచ్ఛంద సంస్థ బ్రిడ్జ్ ఇండియా మహిళా రిజర్వేషన్లు ప్రజాస్వామ్య ప్రక్రియలో మహిళల భాగస్వామ్యం అనే అంశంపై నిర్వహించిన సమావేశంలో కల్వకుంట్ల కవిత కీలకోపన్యాసం చేశారు. ఆమె మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదంలో తెలంగాణ సీఎం కేసీఆర్ కీలక పాత్ర పోషించారని తెలిపారు. రాష్ట్రం ఏర్పడిన తొలి అసెంబ్లీ సమావేశాల్లోనే మహిళా బిల్లును పార్లమెంటు ఆమోదించాలని తీర్మానం చేయించి కేంద్రానికి పంపించారని గుర్తు చేశారు. ఆ తర్వాత అనేక సందర్భాల్లో బీఆర్ఎస్ పార్టీ ఎంపీలు పార్లమెంట్‌లో ఈ అంశాన్ని లేవనెత్తారని, ప్రధాన మంత్రికి కూడా సీఎం కేసీఆర్ లేఖ రాశారని వివరించారు. అయితే, మహిళా రిజర్వేషన్లో ఓబీసీ మహిళలకు కోటా లేకపోవడం ఆందోళకరమని, ఓబీసీ మహిళలకు న్యాయం చేయడం కోసం తమ పోరాటం కొనసాగుతుందని ప్రకటించారు.

# సీఎం కేసీఆర్ కోలుకుంటారు..?

- త్వరలోనే కార్యక్రమాల్లోకి

**టీ మీడియా, అక్టోబర్ 7, హైదరాబాద్:**
దీనికి చెక్ పెట్టేందుకు శుక్రవారం కేటీఆర్ నేషనల్ మీడియాతో మాట్లాడుతూ వైరల్ ఫీవర్ తగ్గిన వెంటనే చెస్ట్ ఇన్ఫెక్షన్ వచ్చిందని.. ఒకటి, రెండు రోజుల్లో కోలుకుంటారని చెప్పారు. నిజానికి కేసీఆర్‌కి గతం నుంచి కూడా దీర్ఘకాలిక వ్యాధులు లేవు. తెలంగాణ ఉద్యమ సమయంలో నిరాహార దీక్ష చేసినప్పుడు తప్ప ఎప్పుడు ఆయన ఆసుపత్రిలో అడ్మిట్ అయింది కూడా లేదు. నేను చాలా హెల్ది అంటూ ఆయన చాలాసార్లు ప్రెస్ మీట్స్‌లో కూడా చెప్పుకొచ్చారు.

కానీ ఎన్నికలు దగ్గరపడిన వేళ పది రోజులుగా కేసీఆర్ ఎలాంటి కార్యక్రమాలు చేయకపోవడం, పొలిటికల్ హడావుడి ఈ స్థాయిలో ఉన్న ఆయన మాత్రం బయటకు రాకపోవడం కొంతమేరకు కార్యకర్తలలో ఆందోళన కలిగించింది. కానీ ప్రగతి భవన్ నుంచి వస్తున్న సమాచారం సమాచారం ప్రకారం ఆయన సీజనల్ ఫీవర్‌తో ఇబ్బంది పడ్డారు. వయసు పెద్దది కావడంతో కొంత చెస్ట్ ఇన్ఫెక్షన్ కూడా ఉన్నట్లు చెప్తున్నారు. డీహైడ్రేషన్ కూడా ఉండడంతో పూర్తి రెస్ట్ తీసుకోవాలని డాక్టర్లు సూచించినట్లు తెలుస్తుంది. రోజూ ఉదయం సాయంత్రం డాక్టర్లు విజిట్ చేయడంతో పాటు.. బ్లడ్ టెస్ట్‌లు మాత్రమే ఆయనకు నిర్వహిస్తున్నారు. గత రెండు రోజులుగా కోలుకున్న కేసీఆర్ కొంతమంది ముఖ్య నేతలతో భేటీలు కూడా నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఇక బయట ప్రచారం జరుగుతున్నట్లుగా ప్రగతిభవన్లో ఎలాంటి ఆసుపత్రి సెటప్ కానీ మెడికల్ రూమ్ కానీ ఏర్పాటు చేయలేదు. నిజానికి కేసీఆర్ ఆరోగ్యం ఏ మాత్రం బాగా లేకున్నా వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్తారు. ఇందులో ఎలాంటి దాపరికాలు ఉండవని పార్టీ సీనియర్లు చెప్తున్నారు. త్వరలోనే ఇటు ప్రభుత్వ కార్యక్రమాలు.. అటు పార్టీ కార్యక్రమాల్లో సీఎం యాక్టివ్ అవుతారని నేతలు చెబుతున్నారు.

## సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రధాని యాక్షన్ ప్లాన్

- రెండు పథకాల అమలుపై సమీక్ష

**టీ మీడియా, అక్టోబర్ 7, న్యూఢిల్లీ :**
ఈ మేరకు ఎర్రకోట వేదికగా జరిగిన 2023 స్వాతంత్ర్య దినోత్సవ (77వ స్వాతంత్ర్య దినోత్సవం) వేడుకల్లో నరేంద్ర మోడీ కీలక ప్రకటన చేశారు. నగరాల్లో సొంత ఇంటి కలలు కంటున్న వారికి బ్యాంకు రుణాల్లో ఉపశమనం కలిగించే పథకాన్ని ప్రభుత్వం త్వరలో ప్రారంభిస్తుందని ఆయన తెలిపారు. సొంత ఇల్లు లేని నగరాల్లో నివసిస్తున్న మధ్యతరగతి కుటుంబాల కోసం తమ ప్రభుత్వం త్వరలో ఈ పథకాన్ని తీసుకురానుందంటూ వివరించారు. 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు జరిగిన తన చివరి స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రజలకు తాను చేసిన వాగ్దానాలను నేరవేర్చేందుకు.. అభివద్ధిని కొనసాగించేందుకు మళ్లీ అధికారంలోకి వచ్చి.. వచ్చే ఏడాది ఎర్రకోట నుంచి జాతిని ఉద్దేశించి ప్రసంగిస్తానంటూ ప్రధాని మోడీ విశ్వాసం వ్యక్తం చేశారు. అయితే, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా తాను చేసిన వాగ్దానాలు, ప్రకటనలను అమలు చేసే విషయంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ.. శనివారం కీలక సమీక్ష నిర్వహించారు. ఈ ముఖ్యమైన సమావేశానికి ఉన్నతాధికారులు హాజరయ్యారు. తన స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో పేద, మధ్యతరగతి వర్గాల సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు.. గహాలకు సరసమైన రుణాన్ని అందించడం గురించి ప్రధానమంత్రి ప్రస్తావించారు. ఈ ప్రకటనకు అనుగుణంగా, కొత్త పథకాన్ని అమలు చేయడానికి సంబంధించిన విషయాలు.. సన్నాహాల గురించి ప్రధాని మోదీ అధికారులతో సమీక్షించారు. తన స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో గహాలకు సౌర విద్యుత్తును అందించడం గురించి చేసిన ప్రకటనను కూడా ప్రధానమంత్రి ప్రస్తావించారు. ఈ పథకాన్ని అమలు చేయడానికి సంబంధించిన సన్నాహాలను పీఎం మోడీ సమీక్షించి.. పలు సూచనలు చేశారు. 2023 ఆగస్టు 15న తన 10వ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రధాని నరేంద్ర మోదీ దాదాపు 90 నిమిషాల పాటు ప్రసంగించారు. ఎన్డీఏ ప్రభుత్వ విజయాలతో పాటు దేశం ముందున్న వివిధ సవాళ్లు, అవకాశాలు తదితర అంశాలగురించి మాట్లాడారు. ఈ కాలంలో తీసుకున్న నిర్ణయాలు, త్యాగాలు రాబోయే 1,000 సంవత్సరాల పాటు దేశంపై ప్రభావం చూపుతాయని, దేశ సామర్థ్యాన్ని గ్రహించే అవకాశాన్ని కోల్పోవద్దంటూ పౌరులను కోరారు. అవినీతి, వంశపారంపర్య రాజకీయాలు తదితర అంశాలపై ప్రస్తావించిన మోదీ.. పరోక్షంగా ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు. 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు ఇది తన చివరి స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం అయితే, ప్రజలకు తాను చేసిన వాగ్దానాలను నెరవేర్చడానికి, అభివద్ధిని కొనసాగించడానికి వచ్చే ఏడాది ఎర్రకోట నుంచి జాతిని ఉద్దేశించి ప్రసంగిస్తానని ప్రధాని మోడీ విశ్వాసం వ్యక్తం చేశారు.

## అసమానతలు లేని అభివృద్ధి కావాలి

- యథేచ్ఛగా ఆస్తుల లూటీ, నిధుల దోపిడీ
- ప్రజాశ్రేయస్సు కనిపించడం లేదు
- సామాన్యులకు తీరని అన్యాయం
- సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు

**టీ మీడియా, అక్టోబర్ 7,అమరావతి :**
కొద్దికాలంగా పాలన పేరుతో ఆస్తుల లూటీ, నిధుల దోపిడీ యథేచ్ఛగా సాగుతోందని, ప్రజాశ్రేయస్సు, సమాజాభివృద్ధి అనేది కనిపించడం లేదని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు అన్నారు. ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధి, ప్రత్యామ్నాయ విధానాలు అనే అంశంపై సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యాన విజయవాడలో ఎంబివికెలో రెండు రోజులపాటు జరగనున్న సెమినార్‌ను శనివారం రాఘవులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉదారవాద విధానాల అమలు వేగమవుతున్న కొద్దీ పాలనలో ప్రజల సంక్షేమం బాగోగులు అనే విషయాలు పక్కకు పోతున్నాయని తెలిపారు. రాష్ట్రం విడిపోయిన తరువాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు చేసిందేమీ లేదన్నారు. గతంలో చంద్రబాబుగానీ, ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గానీ ప్రజలు ఎంతో చేశామని చెబుతున్నా క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తే సంక్షేమం జాడ కనిపించడం లేదని విమర్శించారు. అనేక నినాదాలు, పిలుపులు, పథకాలు ఎన్ని ఇచ్చినా ఫలాలేవీ పేదలకు చేరడం లేదని పేర్కొన్నారు. జిఎస్‌డిపి పెరిగిందని చెబుతున్న లెక్కలేవీ రాష్ట్ర నికర అభివద్ధికి తోడ్పటం లేదని, లెక్కలకు మాత్రమే పరిమితం అవుతున్నాయని పేర్కొన్నారు. చంద్రబాబునాయుడు హయాంలో జిఎస్‌డిపి 9.3 శాతం ఉందని చెప్పినా, ప్రస్తుతం 7.3 శాతం ఉందని చెప్పినా అవన్నీ ఒకటీరెండు రంగాలకే పరిమితం అయ్యాయని అన్నారు. అప్పట్లో చేపల ఎగుమతి, ప్రస్తుతం ఇసుక, మైనింగు రూపంలో అభివద్ధి ఉందన్నారు. అభివీద్ధిలో కీలకమైన వ్యవసాయం, పరిశ్రమలు, సేవల రంగాల్లో మెరుగదల లేదని తెలిపారు. పక్క రాష్ట్రాలకు ప్రత్యక్ష విదేశీ నిల్వలు బిలియన్లలో వస్తుంటే రాష్ట్రానికి మిలియన్లలో మాత్రమే వస్తున్నాయని తెలిపారు. 2021లో 85 మిలియన్ డాలర్లు మాత్రమే వచ్చాయంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని అన్నారు. ఈ నేపథ్యంలో సామాన్యులు, ప్రజలకు జీవనోపాధి కల్పించే విధంగా అభివృద్ధి ఉండాలని, దీని కోసం సిపిఎం కృషి చేస్తోందని అన్నారు.

## పిడిఎస్ రైస్‌అక్రమంగా రవాణా , స్వాధీనం

**టీ మీడియా, అక్టోబర్ 7,గోవిందరావుపేట :**



అక్రమంగా రవాణా చేస్తున్న పీడీఎస్ బియ్యాన్ని తనిఖీ స్వాధీనం చేసుకున్నట్లు సిఐసిసిఎస్ దయాకర్ రావు తెలిపారు. శనివారం జిల్లా ఎస్పీ గౌస్ ఆలం ఆదేశాల మేరకు సిసిఎస్ దయాకర్ రావు ఆధ్వర్యంలో పసర పోలీసులు సమన్వయంతో డీసీఎం వాహనంలో అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ రేషన్ రైస్ పట్టుకోవడం జరిగింది. సిసిఎస్ దయాకర్ రావు కదనం ప్రకారం పస్రా సర్కిల్ నందు ఆకస్మిక తనిఖీ నిర్వహించగా అనుమానాస్పదంగా వెళుతున్న డీసీఎం నెంబర్ టీఎస్12 యూఏ 1114 డీసీఎం వాహనాన్ని ఆపి తనిఖీ చేసి అందులోని వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా డీసీఎం వాహనంలో లో సుమారు 75 క్వింటాళ్ళ పిడిఎస్ రైస్ ఉన్నదని, లింగాల పరిసర ప్రాంతాల నుండి సేకరించిన పి డి ఎస్ బియ్యాన్ని ప్రజల వద్ద నుండి తక్కువ డబ్బులు ఇచ్చి కొనుగోలు చేసి, ఒక్కసారిగా మహారాష్ట్ర కి తీసుకుని వెళ్లి , అక్కడ అమ్మితే ఎక్కువ మొత్తంలో లాభం వస్తుందనీ, అధిక లాభాలకు ఆశపడి ఈ విధంగా చేశామని ఒప్పుకోవడం జరిగింది. మహారాష్ట్ర కి వెళ్లే క్రమంలో పట్టుబడ్డామని నిందితులు తెలియజేయడం జరిగింది. ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని 75 క్వింటాళ్ల బియ్యం లోడ్ గల డీసీఎం ను స్వాధీన పర్చుకోవటం జరిగిందన్నారు. నిందితుల వివరములు. మాలోత్ తిరుపతి మహముత్తరాం, మొక్క సతీష్ నార్లాపూర్, బీద సుధాకర్ మహముత్తరాం గా పేర్కొన్నారు. 75 గంటల పిడిఎస్ రైసు బియ్యం విలువ సుమారు 112,500 ఉంటుందని అన్నారు. ఎస్ ఐ ఎస్.కె మస్తాన్ మాట్లాడుతూ పేదలకు చెందాల్సిన ప్రభుత్వ బియ్యం ను అక్రమంగా నిల్వ చేసిన, తరలించిన వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోబడుతాయి అని చెప్పటం జరిగింది. ఈ తనిఖీలో సి ఐ సి సి ఎస్ దయాకర్ రావు, సి ఐ పస్రా శంకర్,ఎస్ ఐ పస్రా షైక్ మస్తాన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# అభ్యర్థుల ఎంపికలో కాంగ్రెస్ తర్జనభర్జన

- సర్వేల మీద సర్వేలు
- ఎటూ తేల్చుకోలేకపోతున్న అధిష్టానం
- టికెట్ల ప్రకటన ఎప్పుడు?

**టీ మీడియా, అక్టోబర్ 7, హైదరాబాద్:**
కాంగ్రెస్ తాజా పరిస్థితులు గమనిస్తుంటే రెండో వారంలోనూ విడుదలయ్యే పరిస్థితి కనిపించడం లేదు.. తెలంగాణలో ఎలాగైనా పాగా వేయాలనుకుంటున్న కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపికలోనే తర్జనభర్జన పడటానికి కారణమేంటి? హస్తానికి అంతుచిక్కిన సమస్య ఏమైనా ఉందా? తెరవెనుక రాజకీయమేంటి?కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపికలో ఎడతెగని జాప్యం జరుగుతోంది. ఎన్నికలు దగ్గర పడుతున్నకొద్దీ టికెట్ల ప్రకటన ఆలస్యం అవుతుండటంతో పార్టీ క్యాడర్లో టెన్షన్ పెరుగుతోంది. ఇప్పటికే అధికార బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించి ప్రచారం మొదలుపెట్టింది. కాని కాంగ్రెస్లో అభ్యర్థుల ఎంపిక ఓ కొలిక్కిరాలేదు. ఇప్పటికే ఆశావహుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించి వడపోత కార్యక్రమం పూర్తిచేసింది కాంగ్రెస్.. కాని తుది జాబితా ప్రకటనపై విపరీతమైన జాప్యం చేస్తోంది.. సర్వేల ఆధారంగా అభ్యర్థుల ఎంపిక చేస్తామంటున్న కాంగ్రెస్.. ఇప్పటికే ఓ సంస్థ ద్వారా సర్వే చేయించింది. ఆ తర్వాత కూడా రకరకాల సర్వేలు చేయిస్తుండటమే కాలయాపనకు కారణమవుతోందని తెలుస్తోంది.

### సర్వేల మీద సర్వేలు....

ఇలా సర్వేల మీద సర్వేలు చేయడానికి కూడా ఓ కారణం ఉందంటున్నారు కొంతమంది కాంగ్రెస్ నాయకులు. పార్టీలో పెద్ద ఎత్తున చేరికలు ఉండటం వల్ల కొత్త నాయకులు వస్తున్న కొద్దీ కొత్త సర్వేలు చేయిస్తుండటంతో లెక్కలన్నీ మారిపోతున్నట్లు చెబుతున్నారు. ఏ సర్వేను ప్రాతిపదికగా తీసుకోవాలో కూడా తేల్చుకోలేకపోవడం కూడా అభ్యర్థుల ఎంపికలో ఆలస్యం జరుగుతోందని చెబుతున్నారు. పార్టీలో కొత్తగా వచ్చి చేరిన నేతలు దాదాపు 45 చోట్ల టికెట్లు దక్కించుకునే పరిస్థితి ఉండటం.. ఈ పరిస్థితికి ప్రధాన కారణంగా చెబుతున్నారు. పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సొంత పార్లమెంట్ నియోజకవర్గం నాగర్ కర్నూల్ పరిధిలో రెండు రిజర్వు స్థానాలకు మాత్రమే పాత నేతలకు టికెట్లు దక్కే అవకాశం ఉంది. మిగతా ఐదు చోట్ల ఈ మధ్యే పార్టీలో చేరిన నేతలకే టికెట్లు ఇవ్వాల్సిన అనివార్యత కన్పిస్తోంది.

### ఇంకా ఎవరైనా కొత్త నేతలు వస్తారా?..

అదేవిధంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ బి.మనోహర్ రెడ్డి తాండూరు టికెట్ ఆశిస్తూ 6వ తేదీ శుక్రవారమే కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. అటు హుజూరాబాద్ నియోజకవర్గంలోనూ బల్మూరి వెంకట్ బదులు బలమైన కుటుంబ నేపథ్యం ఉన్న మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు బంధువు ప్రణవ్ బాబుకు టిక్కెట్ ఇచ్చేందుకు డిసైడ్ అయిపోయింది కాంగ్రెస్ పార్టీ. సీఎం కేసీఆర్కు అత్యంత సన్నిహుడైన మాజీ మంత్రి కెప్టెన్ లక్ష్మీకాంతారావు, హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీశ్ బాబు, కరీంనగర్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు జీవీ రామకష్ణారావు సహా బంధుగణం అంతా బీఆర్ఎస్ లో కీరోల్ పోషిస్తుంటే.. ప్రణవ్ మాత్రం చేతిలో చేయ్యేసి సాగేందుకు కాంగ్రెస్ లో చేరిపోవడం చర్చనీయాంశంగా మారింది. వాస్తవానికి ఇప్పటికే టికెట్లు ప్రకటించి ఉంటే.. ఇలాంటి చోట్ల ఇబ్బందులు తలెత్తేవి. దీంతో ఇంకా ఎవరైనా కొత్త నేతలు వస్తారా? అన్న కోణంలోనూ ఆలస్యం చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

### ఎటూ తేల్చుకోలేకపోతున్న అధిష్టానం....

ఇదే సమయంలో బీసీ నేతల పేచీ కూడా అభ్యర్థుల వడబోతకు ఆటంకంగా మారిందంటున్నారు. పార్టీలో బీసీలకు సముచిత స్థానం కోసం ఆ వర్గం నేతలు పట్టుబడుతున్నారు. పొలిటికల్ అఫైర్స్ కమిటీ పి ఎసి నిర్ణయించిన 34 సీట్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంలో కూడా పార్టీలో విస్తత చర్చ జరుగుతుండటంతో ఎటూ తేల్చుకోలేకపోతోంది అధిష్టానం. ముఖ్యంగా పార్టీ వ్యూహకర్త సునీల్ కనుగోలు సర్వేలపైనా అనేక ఫిర్యాదులు కూడా జాబితా జాప్యానికి కారణంగా మారుతున్నాయి.
పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సన్నిహితులకు టిక్కెట్లు ఇప్పించుకునేలా వ్యూహకర్త సునీలు కనుగోలు సర్వే రిపోర్టులు ఇస్తున్నారంటూ కాంగ్రెస్ నేతలే ఆరోపణలు చేస్తున్నారు. థర్డ్ పార్టీతో సర్వేలు చేయించి టిక్కెట్టివ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ కారణంగా దాదాపు 25, 30 నియోజకవర్గాల్లో రీ సర్వే చేయిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ సర్వే రిపోర్ట్ వచ్చాకే అభ్యర్థుల జాబితా ప్రకటిస్తారని చెప్తున్నారు కాంగ్రెస్లో ఓ వర్గం నేతలు. మొత్తం పరిస్థితులను పరిశీలిస్తున్న కొందరు సీనియర్ నేతలు.. ఈ సారి కూడా పాత సంప్రదాయం ప్రకారం నామినేష్లు వేసేవరకు టికెట్ల పంచాయితీ తేలేది లేదంటూ నిర్వేదం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే దాసరి



**టి మీడియా, అక్టోబర్ 7, ఓదెల :**
ప్రతి ఇంటికి బిఆర్ఎస్ పథకాలు అందాయి ఇంక మరెన్నో కొత్త పథకాలు అందించడానికి, కెసిఆర్ బిఆర్ఎస్, మీ కోసమే పని చేస్తుంది అన్నారు. పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం కనగర్తి గ్రామంలో బిఆర్ఎస్ ఇంటింటికి ప్రచార కార్యక్రమం లో పెద్దపల్లి శాసన సభ్యులు దాసరి మనోహర్ రెడ్డి ప్రచార కార్యక్రమం నిర్వహించారు, కళాకారులు డప్పు చప్పులతో ఆహ్వానించారు. ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేయబడుతున్న సంక్షేమ పథకాలను నియోజకవర్గంలో జరిగిన అభివద్ధి పనులు వివరించారు,కనగర్తి గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం కొరకు దాదాపు రెండు కోట్ల రూపాయలు అందించడం జరిగిందన్నారు,886 మందికి పెన్షన్ ప్రతి నెల 22 లక్షల పదిహేను వేల రూపాయలు ఇస్తుందన్నారు, సీఎం రిలీఫ్ ఫండ్ ముఖ్యమంత్రి నిధి నుండి 175 మందికి 50 లక్షల 16,000 300 రూపాయలు పేదవారికి అందించడం జరిగిందన్నారు. ఎల్ ఓ సి ద్వారా రెండు లక్షల 50 వేల రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు, మహిళా బిల్డింగ్ కొరకు 8 లక్షల 25 వేల రూపాయలు ఇప్పించారని మళ్ళీ ఏడు లక్షల రూపాయలు పూర్తి చేయడం, కొరకు అందిస్తామన్నారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమం ద్వారా 2340 మంది వినియోగించుకున్నారన్నారు.
రైతుబంధు పథకం ద్వారా మూడు గ్రామాలకు కలిపి 2212 మంది రైతులకు ప్రతి పంటకు 20 కోట్ల 35 లక్షలరూపాయలు,అందిస్తున్నామన్నారు,తెలంగాణ ప్రభుత్వం తెచ్చుకున్న తర్వాత కరెంటు కొరత కూడా లేకుండా జరిగిందన్నారు,ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు పరుస్తున్న తీరును వివరించారు,బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక రైతుబంధు, రైతు బీమా, దళిత బందు, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ ఇంకా ఎన్నో పథకాల ద్వారా పేదల జీవితాల్లో వెలుగులు నింపాయనున్నారు, అధికారంలో ఉన్న నాడు ఏమి చేయలేని వారు నేడు అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు,గత పాలకుల హయాంలో పెద్దపెల్లి నియోజకవర్గం అభివద్ధి నోచుకోలేదని, తెలంగాణ ప్రభుత్వం వచ్చాక అభివద్ధి పనులను చూసి ఓర్వలేక బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు,రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలు ఆశీర్వదించాలని తనని గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఓదెల మండల బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఐ రెడ్డి వెంకట్ రెడ్డి, మండల ఎంపిటిసిలు సరోజన- మొండయ్య, కనగర్తి సర్పంచ్ కోట దామోదర్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు రావుల స్వామి, ఉపాధ్యక్షులు అంబాల కుమార్, కొట్టే మహేందర్, దుర్గయ్య, ఆళ్ల రాజిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్, ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, సదాశివ్, మణికంఠ, శ్రీనివాస్, సదయ్య, శంకరయ్య టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కేటాయింపు

- తహాశీల్దారు కి వినతిపత్రం

**టీ మీడియా, అక్టోబర్ 7, లక్షెట్టిపేట :**
లక్షెట్టిపేట ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా ఆధ్వర్యంలో వర్కింగ్ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సి,సి ఎల్,ఏ ద్వారా విడుదలైన సర్కులర్ లక్షెటిపేట ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని లక్షెట్టిపేట ఎమ్మార్వోకు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నేరెళ్ల రాజేశ్వర్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. లక్షెటిపేట ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా జర్నలిస్టులమైన మేము మున్సిపాలిటీ,మండల పరిధిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వచ్చే ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు పాత్రికేయులకు సక్రమంగా అందేలాగా అవగాహన కల్పించుటకు వార్త కథనాల రూపంలో కృషి చేస్తున్నాము. అదేవిధంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం, ప్రజల సమస్యలను వార్త కథనాల రూపంలో వ్రాస్తూ కేంద్ర స్థాయిలో పనిచేస్తున్నాం. గత 16 సంవత్సరాలుగా జర్నలిస్టుగా సామాజిక బాధ్యతతో ఎలాంటి వేతనాలు లేకుండా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటున్నాము. అంతేకాకుండా ఇంతవరకు ప్రభుత్వాల నుండి ఎలాంటి లబ్ధి పొందలేదు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వం ప్రకటించింది. అట్టి ఇళ్ల స్థలాలు పొందుటకు మేము అందరం అన్ని విధాలుగా అర్హులుగా ఉన్నాము. కావున ప్రభుత్వం ప్రకటించిన ఇండ్ల స్థలాలు వెంటనే మంజూరు చేయాలని లక్షెటిపేట ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా అధ్యక్షులు నేరెళ్ల రాజేశ్వర్ కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు అశోక్,ఓరగంటి సత్యనారాయణ,మదని కృష్ణ, గంధం సత్యనారాయణ, షారుక్, పెట్టెం నరేష్, వేణు, ఎస్ కె.అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ లో భారీగా చేరికలు

**టీ మీడియా, అక్టోబర్ 7, తాడ్వాయి :**
సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. శుక్రవారం సాయంత్రం తాడ్వాయి మండల కేంద్రంలో ఇందిరానగర్, నర్సింగాపూర్ గ్రామాలకు చెందిన 150 మంది కాంగ్రెస్ బిజెపి పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు యువకులు మహిళలు బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు బంగారు సాంబయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలోకి చేరిన గంట మనోజ్ రెడ్డి, గట్టు వంశీ, చీమల శ్రావణ్ కుమార్, తాటి దిలీప్, పోలుదాసరి రంజిత్, తుమ్మల రాజేందర్, నవీన్, దాగం నిఖిల్ లకు, బిఆర్ఎస్ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి గులాబీ కండువాలు కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి నాగజ్యోతి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మంత్రి కేటీఆర్ సహకారంతో ములుగు నియోజకవర్గ అభివద్ధి దిశగా ముందుకు సాగుతుందని ఆమె గుర్తు చేశారు. దేశంలో సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలంతా కోరుకుంటున్నారన్నారు. ప్రజలకు అండగా ఉండే ఏకైక పార్టీ బీఆర్ఎస్ అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు చల్ల రజనీకర్ రెడ్డి, జిసిసి డైరెక్టర్ పులుసం పురుషోత్తం, మాజీ మండల అధ్యక్షుడు బండారి చంద్రయ్య, మేడారం ట్రస్ట్ బోర్డ్ మాజీ ఉత్సవ కమిటీ చైర్మన్ కొర్నెబెల్లి శివయ్య, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ మేనిఫెస్టోతో ప్రతిపక్షాలకు దిమ్మతిరగాల్సిందే

- మంత్రి హరీశ్‌రావు

**టీ మీడియా, అక్టోబర్ 7, మంచిర్యాల :**
బీఆర్ఎస్ పార్టీ ప్రకటించబోయే మేనిఫెస్టోతో ప్రతిపక్షాలకు దిమ్మతిరగాల్సిందే అని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. మంచిర్యాలలో మంత్రి హరీశ్‌రావు వివిధ అభివద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. పెన్షన్లు ఎంత పెంచాలి.. రైతుబంధు ఎంత పెంచాలి.. మహిళలకు ఇంకా ఏం చేయాలని సీఎం కేసీఆర్ సమాలోచనలు చేస్తున్నారని మంత్రి తెలిపారు. త్వరలోనే బీఆర్ఎస్ మేనిఫెస్టో రాబోతోంది. ఆ మేనిఫెస్టో వచ్చిందంటే ప్రతిపక్షాల మైండ్ బ్లాక్ అవ్వాల్సిందే. దిమ్మతిరిగిపోతది. కేసీఆర్ అంటే నమ్మకం, విశ్వాసం. కాంగ్రెసోళ్లు అంటే నయవంచన.. నాటకం. ఓట్ల కోసం మాయమాటలు చెబుతున్నారు. కొట్లాడుకునే సంస్కృతి వారిది. ఒక్క మాటలో కాంగ్రెస్ సంస్కృతి చెప్పాలంటే.. మాటలు, మూటలు, ముఠాలు, మంటలు. ఇది కాంగ్రెస్ పార్టీ సంస్కృతి అని మంత్రి తెలిపారు. అరచేతిలో వైకుంఠం చూపించి, కర్ణాటక నుంచి డబ్బులు సంచులు తెచ్చి గెలవాలని కాంగ్రెస్ పగటి కలలు కంటోంది అని హరీశ్‌రావు పేర్కొన్నారు. కేసీఆర్ ఉన్నంత కాలం కాంగ్రెస్ ఆటలు సాగవు. కేసీఆర్ హయాంలో కరువు లేదు.. కర్ఫ్యూ లేదు. కరువు, కర్ఫ్యూలు లేకుండా ప్రశాంతంగా పరిపాలన సాగుతుంది. నక్సలైట్లతో చర్చలు జరపుతామని చెప్పి వారిని మట్టుబెట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. ఆరు కిలోల బియ్యం, పగటి పూట కరెంట్ ఇస్తామని, తండాలను గ్రామపంచాయతీలు చేస్తామని చెప్పి మోసం చేశారు. వాళ్లు చేసిందేమీ లేదు. కేసీఆర్ ఢిల్లీని కదిలించి తెలంగాణను సాధించారు. తెలంగాణ రాకపోతే కల్యాణలక్ష్మి, రైతుబంధు వంటి పథకాలు వచ్చేవా అని హరీశ్‌రావు అడిగారు.

# దేశానికే ఆదర్శం బీఆర్ఎస్ పథకాలు

- పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు
- 9న కేటీఆర్ కు ఘనంగా స్వాగతం పలకాలి

**టీ మీడియా, అక్టోబర్ 7,పెద్దవంగర:**



దేశానికే ఆదర్శంగా తెలంగాణ బీఆర్ఎస్ పథకాలు అమలవుతున్నాయని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సాయి గార్డెన్ లో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వ సంక్షేమ, అభివద్ధి పథకాలు బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో లేవన్నారు. ఎన్నికల సమయంలో ఆ పార్టీ నాయకులు కనిపిస్తారని, ఆ తర్వాత అడ్రస్ ఉండదని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే పరమావధి బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రతి గడపకు కేసీఆర్ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని కార్యకర్తలు సూచించారు. వచ్చే ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ నెల 9 న పాలకుర్తి నియోజకవర్గంలో రాష్ట్ర పురపాలక శాఖ, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ పర్యటిస్తారని చెప్పారు. కేటీఆర్ కు బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున స్వాగతం పలకాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, మండల అభివద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, సోమేశ్వర రావు, సీనియర్ నాయకులు కేతిరెడ్డి సోమనర్సింహా రెడ్డి, ముత్తినేని శ్రీనివాస్, పాలకుర్తి యాదగిరిరావు, ఎంపీటీసీ సభ్యులు బానోత్ రవీందర్ నాయక్, రైతు సమన్వయ కమిటీ చైర్మన్ పాకనాటి సోమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా అరెస్టులు చేయించిన ఎమ్మెల్యే

- ప్రజా సమస్యల కోసం ప్రశ్నిస్తే అరాష్ట

**టి మీడియా, అక్టోబర్ 7, ఓదెల :**



పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం, కనగర్తి గ్రామంలో శనివారం స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి గడపగడపకు యాత్ర జరిగింది. స్థానిక గ్రామస్తులు దాసరి మనోహర్ రెడ్డి ని కలిసి సమస్యలు చెబుదాం అనుకుంటే ప్రశ్నించే గొంతుకలైనటువంటి బీఎస్పీ నాయకులను అక్రమ అరెస్టులు చేయడం జరిగింది, దాదాపు 10 మంది పోలీస్ వ్యవస్థను అడ్డం పెట్టుకొని కనగర్తి గ్రామాంలో యాత్రను చేయడం జరిగింది. దాసరి మనోహర్ రెడ్డి కనగర్తి గ్రామానికి ఏం అభివృద్ధి చేశారు ఎన్ని దళిత బంధు, ఎన్ని బీసీ బందులు,ఎన్ని గృహలక్ష్మి, ఎన్ని డబుల్ బెడ్ రూమ్, నిరుద్యోగ భృతి ఎంతమందికి ఇస్తున్నారు చెప్పాలని మనోహర్ రెడ్డి ని బీఎస్పీ నాయకులు ప్రశ్నించడానికి వెళ్తుంటే అన్యాయంగా అక్రమ అరెస్టులు చేస్తే మీరు మా పోరాటాన్ని ఆపలేరని బీఎస్పీ నాయకులు హెచ్చరించడం జరిగింది స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులకు ఇసుక దందాలో హస్తముంది గనుకనే ఈరోజు దాసరి మనోహర్ రెడ్డి,ని ప్రశ్నించడానికి వాళ్లు ముందుకు రాలేకపోయారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎండి రియాజ్, కళ్యాణం మహేష్, బండ నిఖిల్ కుమార్ యాదవ్, దొడ్డి అశోక్, మొండెద్దుల సతీష్, ఆవుల శ్రీనివాస్, పిట్టల శివ తదితరులు పాల్గొనడం జరిగింది.

## సిక్కింలో వరదలు

- పెరుగుతున్న మరణాలు

**టీ మీడియా, అక్టోబర్ 7, సిక్కిం :**



సిక్కింలో సంభవించిన ఆకస్మిక వరదల మతుల సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది. వరదల్లో చిక్కుకుని మరణించిన వారి సంఖ్య 53కి చేరింది. చనిపోయిన వారిలో ఏడుగురు జవాన్లు కూడా ఉన్నారు. ఇక పొరుగున్న ఉన్న పశ్చిమబెంగాల్‌లోని తీస్తా నదిలో ఇప్పటివరకు 26 వృతదేహాలు లభ్యమైనట్లు శుక్రవారం విడుదల చేసిన సిక్కిం రాష్ట్ర విపత్తు నిర్వహణ శాఖ (ఎస్ఎస్‌డిఎంఎ) నివేదిక పేర్కొంది. ఇంకా 142 మంది గల్లంతయ్యారని ఈ నివేదిక తెలిపింది. ఈ వరదల కారణంగా 2,413 మందిని రెస్క్యూ సిబ్బంది రక్షించారని, సుమారు 1203 ఇళ్లు దెబ్బతిన్నాయని ఈ ఎస్ఎస్‌డిఎంఎ నివేదిక తెలిపింది. ఈ వరదల వల్ల సుమారు 25,065 మంది ప్రజలు ప్రభావితమయ్యారు. 6875 మంది 22 సహాయ శిబిరాల్లో తలదాచుకుంటున్నారని సిక్కిం విపత్తు నిర్వహణ శాఖ పేర్కొంది. వరదల కారణంగా 13 వంతెనలు వరదలో కొట్టుకుపోయాయని, ఉత్తర సిక్కింలో కమ్యూనికేషన్‌కు అంతరాయం ఏర్పడినట్లు ఎస్ఎస్‌డిఎంఎ నివేదిక తెలిపింది.

**సీఎం ఉన్నతస్థాయి సమావేశం**

వరదల నేపథ్యంలో సిక్కిం ముఖ్యమంత్రి ప్రేమ్ సింగ్ తమాంగ్ శుక్రవారం సాయంత్రం ఉన్నతస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సహాయక చర్యలు, పునరుద్ధరణ పనులపై సమీక్షించారు. చుంగ్‌తంగ్ వరకు రోడ్డు కనెక్టివిటీని ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని సిఎం అధికారులను ఆదేశించారు. నాగా నుంచి టూంగ్ వరకు వీలైనంత త్వరగా రహదారిని నిర్మించాలని పేర్కొన్నారు. వరదల కారణంగా మరణించిన వారి కుటుంబాలకు రూ. 4 లక్షల పరిహారం ప్రకటించారు.



## ఆసియా క్రీడల్లో భారత క్రికెట్ జట్టుకు స్వర్ణం

- వర్షం కారణంగా ఫైనల్ రద్దు

**టీ మీడియా, అక్టోబర్ 7, న్యూఢిల్లీ :**

ఆసియా క్రీడల క్రికెట్ ఈవెంట్ లో భారత జట్టుకు స్వర్ణం లభించింది. ఆఫ్ఘనిస్థాన్‌తో ఫైనల్ మ్యాచ్ వర్షం కారణంగా ఫలితం తేలకుండానే ముగిసింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన టీమిండియా బౌలింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్‌కు దిగిన ఆఫ్ఘనిస్థాన్ 18.2 ఓవర్లలో 5 వికెట్లకు 112 పరుగులు చేసింది. ఈ దశలో మొదలైన వర్షం ఎంతకీ ఆగకపోవడంతో మ్యాచ్‌ను రద్దు చేశారు. అయితే, టోర్నీలో ఆఫ్ఘనిస్థాన్ కంటే టీమిండియా సీడింగ్ మెరుగ్గా ఉండడంతో, టీమిండియానే విజేతగా ప్రకటించారు. ఆసియా క్రీడల క్రికెట్ ఈవెంట్లో భారత పురుషుల జట్టు పాల్గొనడం ఇదే తొలిసారి. అరంగేట్రంలోనే బంగారు పతకం దక్కింది. ఆసియా క్రీడల్లో భారత్‌కు ఇది 27వ స్వర్ణం.

## నూతన పవర్ ట్రాన్స్ఫార్మర్ ప్రారంభించిన ఎమ్మెల్యే

- బొల్లం మల్లయ్య యాదవ్

**టీ మీడియా, అక్టోబర్ 7, కోదాడ :**



కోదాడ మండల పరిధిలోని తొగర్రాయి గ్రామంలో 33/11కే.వి సబ్ స్టేషన్ లో లో వోల్టేజ్ సమస్యను తీర్చేందుకు కోటి 20 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటుచేసిన (8 ఎం.వి.ఏ) ట్రాన్స్ఫార్మర్ ను కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేనివిధంగా తెలంగాణలో అన్ని రంగాల వినియోగదారులకు 24 గంటలు నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి. ఈ. వెంకట కష్ణయ్య, ఏ డి ఈ వెంకన్న, రూరల్ ఏఈ శ్రీనివాస్ రావు, సర్పంచులు దొంగల లక్ష్మీనారాయణ, శెట్టి సురేష్, ఎంపిటిసి శంకరశెట్టి కోటేశ్వరరావు, లైవ్ ఇన్స్ స్పెక్టర్ బాలకృష్ణ, ఫోర్ మెన్ వీరభద్ర రావు,విద్యుత్ సిబ్బంది నరసింహారావు, కిరణ్, రమణారెడ్డి తొగర్రాయి గ్రామ ప్రజలు రైతులుతదితరులు పాల్గొన్నారు.

## కోదాడలో చేనేత హస్త కళ ప్రదర్శన, అమ్మకం ప్రారంభం

**టీ మీడియా, అక్టోబర్ 7, కోదాడ :**



కోదాడ పట్టణంలోని వర్తక సంఘం భవనంలో ఏర్పాటుచేసిన చేనేత హస్తకాల ప్రదర్శన, అమ్మకమును వారు ప్రారంభించి మాట్లాడారు. ఇక్కడి ప్రదర్శనలో చేనేత దుస్తులు రకరకాల మోడల్స్ లో తక్కువ ధరకే లభిస్తాయని నేటి నుండి 15 రోజులపాటు నిర్వహించే ఈ ప్రదర్శన అమ్మకములను కోదాడ నియోజకవర్గ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పవన్ కుమార్, బిఆర్ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు రోజా రమణి, పిట్టల భాగ్యమ్మ,మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే కష్టాలు దూరం

- మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి

**టీ మీడియా, అక్టోబర్ 7, నవీపేట్:**



కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రంలో ప్రజల రైతుల, ఉద్యోగుల, మహిళల, కార్మికుల మరియు యువకుల కష్టాలు దూరం అవుతాయని మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంతో పాటు ఆశాజ్యోతి కాలనీ, బినోల, గాంధీ నగర్ గ్రామాలలో ఇంటింటికి కాంగ్రెస్ మేనిఫెస్టో పత్రాలను పంచుతూ శనివారం ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజల కష్టాలు దూరమవుతాయని అన్నారు. కేంద్రంలోని బిజెపి రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజలకు మాయ మాటలు చెప్పి మోసం చేస్తున్నాయని మూడోసారి మోసపోవద్దని సూచించారు. ఈ సందర్భంగా ఆశాజ్యోతి కాలనీలో మహిళలు, యువకులు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు సుధాకర్ రావు, జిల్లా నాయకులు గడుగు గంగాధర్, తాహెర్ బిన్ హుందాన్, నగేష్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రాజేందర్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, షేక్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి మండల సర్వసభ్య సమావేశం

**టీ మీడియా, అక్టోబర్ 7, జన్నారం:**



సమస్యల పరిష్కారానికి మండల సర్వసభ్య సమావేశం అని ఎంపీపీ మాదాడి సరోజన అన్నారు. రోజున మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ మాదాడి సరోజన అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ.. మండలంలో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారానికి కషి చేస్తున్నామని,దీనికి అందరూ సహకరించాలని కోరారు. అనంతరం తహసిల్దార్ వనజరెడ్డి మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికలకు మండల ప్రజలందరూ సహకరించి శాంతియుత వాతావరణంలో ఎలక్షన్లు జరిగేలా చూడాలని, కొత్తగా పెళ్లయిన యువతులు వారి పుట్టింట్లో ఉన్న రేషన్ కార్డులలో పేర్లు తొలగించుకోవద్దని, రేషన్ కార్డులో కొత్తగా పేరు చేర్చుకోవడానికి,నూతన ఓటరు నమోదు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని అన్నారు.అనంతరం ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు తమ నివేదికలు చదివి వినిపించారు. వ్యవసాయ శాఖ అధికారి సంగీత తన నివేదికను చదివి వినిపిస్తుండగా మండలంలో యూరియా కొరత తీవ్రంగా ఉందని,యూరియా బస్తాలు అధిక ధరలకు అమ్ముతున్నారని,యూరియా బస్తాలు లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని, ఆందోళనలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ప్రజా ప్రతినిధులు సర్పంచులు నిలదీశారు.దీంతో ఎరువుల కొరత రాకుండా చూడాలని అధికారులను ఎంపీపీ ఆదేశించారు. అనంతరం విద్యుత్ ఏఈ తన నివేదికను చదివి వినిపిస్తుండగా పొన్కల్ సర్పంచ్ జక్కు భూమేష్ మండల కేంద్రంలోని ప్రధాన రహదారి మీదుగా విద్యుత్ పోల్స్ సరిగా లేక విద్యుత్ లో తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని వెంటనే సమస్యను పరిష్కరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అరుణారాణి, తహసిల్దార్ వనజరెడ్డి, ఎంపీపీలు, సర్పంచులు,ప్రజా ప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

- మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి
- ఆరు గ్యారెంటీ లపై మండలం లో ప్రచారం

**టీ మీడియా, అక్టోబర్ 7, నడిగూడెం :**



వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీదే అధికారం అని కోదాడ మాజీ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. 6 గ్యారంటీల పథకాలపై శనివారం మండల కేంద్రం నడిగూడెంలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రత్యేక రాష్ట్రం వస్తే బ్రతుకులు మారుతాయి అనుకున్న తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నిరాశ మిగిల్చారని ఎద్దేవ చేశారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ప్రజలను కోరారు. అధికారం చేపట్టిన రోజే 6 గ్యారంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. చాకిరాల శ్రీరంగాపురం తెల్లబెల్లి రత్నవరం ఈ కె పేట రామాపురం గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ సభ్యులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, కోదాడ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు,వట్టిపులి వెంకటేష్ మండల పార్టీ అధ్యక్షుడు భూత్కూరు వెంకట్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శీను ప్రధాన కార్యదర్శి వేపూరి తిరుపతమ్మ సుధీర్,స్థానిక ఎంపీటీసీ గుండు శ్రీను పందిరి వెంకటరెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు నర్సిరెడ్డి నాయకులు గుండు లింగరాజు, పల్లపు శ్రీను యాతాకుల ప్రమోద్, గోవింద్, ప్రసాద్,సైదులు, సర్పంచ్ పగడాల పద్మ ప్రభాకర్ రెడ్డి, సోమగాని రవి విజయవర్ధన్ రెడ్డి, ఉపేందర్, నలమాద వీరబాబు,రవి, శ్రీనివాస రెడ్డి,అస్మా నాగరాజు శ్రీరామ్ శ్రీకాంత్ శ్రీను నరేష్ వివిధ గ్రామాల నాయకులు,మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధు పేద దళితులకే ఇవ్వాలి

- మంద రవి

**టి మీడియా, అక్టోబర్ 7, మేళ్ల చెరువు :**



మేళ్లచెరువు మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ , హుజూర్నగర్ నియోజకవర్గ పార్టీ అధ్యక్షులు మంద రవి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా దళితులు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన దళిత బంధులో పేద దళితులకు జరిగిన అన్యాయంతో బాబాసాహెబ్ అంబేద్కర్ మెయిన్ సెంటర్లో మాల, మాదిగ, బేడా బుడగ జంగాల సామాజిక వర్గాల అందరు కూడా దళిత బందుకు మాకు ఎందుకు అర్హత లేదు? దళిత బందుకు మేమెందుకు అర్హులం కాము? "దళిత బందు" కి దళితులు అర్హులు కారా? దళిత బందు కారు గుర్తోళ్ళకేనా! డబ్బు, పొలాలు, నగలు, వాహనాలు ఉన్న వారికే నా! సిగ్గు, సిగ్గు అనేటటువంటి నిదానాలతో, అధికార పార్టీ కనుసనల్లో ఉన్న బిఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు మాత్రమే దళిత బంధు ప్రకటించడం సిగ్గుచేటుగా భావిస్తున్నాం. ఇట్టి దళిత బంధు కేటాయింపులో సంపన్న వర్గాల దళితులకే కేటాయించడం దుర్మార్గమని దళితులు వాపోయారు. ఈసందర్భంగా రవి మాట్లాడుతూ..రేపు రాబోయే రోజుల్లో బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నియోజికవర్గాలకు ఏనుగు గుర్తుకు ఓటు వేస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీ, అగ్రవర్ణ పేదలందరికి సమన్యాయం జరుగుతుందని, ఇప్పుడున్న అధికార పార్టీకి చరమ గీతం పాడాలని, ఓటు హక్కుతోనే అది సాధ్యపడుతుందని విశ్వసించడం జరిగింది.

ఎన్ని కేసులు పెట్టినా, ఎన్ని బెదిరింపు కాల్స్ వచ్చినా మా హక్కు అయినా దళిత బంధు మేము పొందటానికి వెనకాడబోమని, దళితులందరూ ముక్తకంఠంతో కేసీఆర్ని గద్దించుతామని నినదించడం జరిగింది. ఇటి కార్యక్రమంలో బియస్పీ సూర్యాపేట జిల్లా మహిళా కన్వీనర్ వెంపటీ నాగ మణి, నియోజీక వర్గ మహిళా కన్వీనర్ మెండం రమణ, మండల నాయకులు యామపంగు మహేష్ , బేడా బుడగ జంగాల నాయకుడు సిరిసాల, దళిత మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## బతుకమ్మ చీరల పంపిణీ

**టీ మీడియా, అక్టోబర్ 7, నడిగూడెం :**

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం నందు స్థానిక సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాగా మహిళల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాము నాయక్, వార్డు సభ్యులు అంగన్వాడి టీచర్లు ఆశా వర్కర్లు రేషన్ డీలర్లు ఫీల్డ్ అసిస్టెంట్, ఈబికేలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## లంచం తీసుకుంటూ పట్టుబడ్డ రెవెన్యూ అధికారులు

**టీ మీడియా, అక్టోబర్ 7, కమలాపురం(కడప) :**

రైతు నుంచి లంచం తీసుకుంటుండగా రెవెన్యూ అధికారులను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. వీరపనాయునిపల్లి మండలం వెల్దుర్తికి చెందిన రైతు శేఖర్ తన ఆరు ఎకరాల పొలం చుక్కల భూమిని ఆన్‌లైన్‌లో ఎక్కించుకోవడానికి 2012 నుంచి ఎమ్మార్వో కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. అయితే డిప్యూటీ తహశీల్దార్ శ్రీకాంత్ రెడ్డి, వీఆర్వో మునికృష్ణ రూ.50 వేలు ఇవ్వాలని లంచం డిమాండ్ చేశారు. దీంతో రైతు శేఖర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. ఈ మేరకు వీరపునాయునిపల్లె రెవెన్యూ కార్యాలయంపై దాడి చేశారు. రూ. 30 వేలు లంచం తీసుకుంటూ వీఆర్వో మునికృష్ణ, డిప్యూటీ తహశీల్దార్ శ్రీకాంత్ రెడ్డి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

## అఫ్ఘానిస్థాన్‌లో భారీ భూకంపం

- రిక్టర్ స్కేలుపై 6.2 తీవ్రత నమోదు

**టీ మీడియా, అక్టోబర్ 7, కాబూల్:**




అఫ్ఘానిస్థాన్‌లో శనివారం మధ్యాహ్నం భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై ఈ భూకంప తీవ్రత 6.2 గా నమోదైంది. శనివారం మధ్యాహ్నం 12:42 గంటలకు తుర్క్‌మెనిస్థాన్‌లోని అస్గాబట్ నగరానికి ఆగ్నేయంగా 428 కిలో మీటర్ల దూరంలో సముద్ర మట్టానికి 34 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం నమోదైందని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ వెల్లడించింది. అయితే, ఈ భూకంపానికి సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉందని అధికారులు తెలిపారు. ఈ భూకంపంవల్ల జరిగిన ఆస్తి, ప్రాణ నష్టానికి సంబంధించి ఇంకా ఎలాంటి సమాచారం లేదని వారు పేర్కొన్నారు.

## మహిళా టీచర్ పై లైంగిక వేధింపులు

**టి మీడియా, అక్టోబర్ 7, ఓదెల :**

పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలం కొలనూరు స్కూలు టీచర్ గా పని చేస్తున్న మహిళ ఎస్ జి టి టీచర్ మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ కొలనూరు అదే పాఠశాలలో పనిచేయుచున్న తోటరాజు తండ్రి పేరు రాయలింగు వయసు 38 సంవత్సరాలు కులం మున్నూరు కాపు కరీంనగర్ అను వ్యక్తి లైంగిక వేధింపులు చేస్తూ కులం పేరుతో తిట్టినాడని ఫిర్యాదు మేరకు లైంగిక వేధింపుల చట్టం మరియు ఎస్సీ ఎస్టీ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పొత్కపల్లి ఎస్సై శ్రీధర్ తెలిపరు.

## సుమంత్ రెడ్డికి సన్మానం చేసిన దుర్గ భవాని కమిటీ

**టి మీడియా, అక్టోబర్ 7, ఓదెల :**




పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలం పొత్కపల్లి గ్రామానికి చెందిన వ్యవసాయ కుటుంబం నుంచి ఎంతో కష్టపడి ఆర్మీ రిక్రూట్మెంట్ లో గత నాలుగు సంవత్సరాల క్రితం ఉత్తీర్ణుడైనా కొన్ని సొంత కారణాల వలన ఆర్మీ జాబ్ కి దూరమైన కృషి పట్టుదల ఉంటే దేనినైనా సాధించగలమని పోలీసు ఉద్యోగం పై మక్కువ పెంచుకోవడంతో పాటు కష్టపడి ఉద్యోగం సాధించాడు. తన చిన్న వయసులోనే తండ్రిని కోల్పోవడం అన్ని తానే అయి సుమంత్ రెడ్డి తల్లి తన ఇద్దరు కొడుకులని ప్రయోజకుల్ని చేయాలని అహర్నిశలు కష్టపడుతూ వారి విజయంలో తోడైంది, కానిస్టేబుల్ ఫలితాలలో సూర సుమంత్ రెడ్డి సివిల్ పోలీస్ కానిస్టేబుల్ గా ఎంపికవగా పోత్కపల్లి దుర్గాభవాని కమిటీ ఆధ్వర్యంలో సుమంత్ రెడ్డికి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు,ఈ సందర్భంగా దుర్గా భవాని కమిటీ అధ్యక్షులు బండారి ప్రశాంత్ మాట్లాడుతూ సుమంత్ రెడ్డి చిన్నప్పటి నుంచి మాతో కలిసి చదువుకొని, ఎంతో కష్టపడి సివిల్ కానిస్టేబుల్ గా ఎంపిక అవడం చాలా సంతోషంగా ఉందన్నారు అదేవిధంగా పోలీస్ డిపార్ట్మెంట్లో మరెన్నో సేవలు చేసి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నామన్నారు,ఈ కార్యక్రమంలో ఆళ్ల తిరుపతిరెడ్డి, బండారి వినోద్, తోకల తిరుపతి రెడ్డి, పాల్గొన్నారు.

## విజయలక్ష్మిని సన్మానించిన జనచైతన్య ట్రస్ట్

**టి మీడియా, అక్టోబర్ 7, హుజూర్ నగర్ :**



గురువారం వెలువడిన కానిస్టేబుల్ ఫలితాల్లో జనచైతన్య ట్రస్ట్ కోశాధికారి బీవీ మెడికల్స్ శ్రీపతి సతీమణి విజయలక్ష్మి సివిల్ కానిస్టేబుల్ ఉద్యోగం మొదటి ప్రయత్నంలోనే పొందడంతో శనివారం జనచైతన్య ట్రస్ట్ తరుపున ప్రత్యేకంగా అభినందనలు తెలిపి, శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ సందర్బంగా సివిల్ కానిస్టేబుల్ ఉద్యోగం పొందిన విజయలక్ష్మి మాట్లాడుతూ.. నేను ఎగ్జామ్స్ ప్రిపరేషన్ కోసం హైదరాబాద్ లో ఉన్న సమయంలో నన్ను ఎంతగానో పొత్సహించి నన్ను ప్రతి విషయంలో సపోర్ట్ చేసిన నా భర్త, మా అత్తమామలు, నా తల్లితండ్రులు ముఖ్యంగా నా పిల్లలకు ఈ విజయం అంకితమిస్తున్నా, నేను ఎస్సై ఉద్యోగం సదించాలనే లక్ష్యంతో కోచింగ్ తీసుకుని ఎస్సై జాబ్ కొన్ని మార్కులతో చెజార్చుకోవడంతో అసంతప్తి చెందిన సివిల్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించడం పట్ల సంతోషంగా ఉన్నాను. ఈ ఉద్యోగం ద్వారా ఎంపికైన పరిధిలో విధులు నిర్వహిస్తూ పేద ప్రజలకు నా వంతుగా నిస్వార్ధంగా సేవ చేస్తాను అని తెలుపుతూ, ట్రస్ట్ తరుపున మీరు చేస్తున్నా కార్యక్రమాలకు నా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జనచైతన్య ట్రస్ట్: వ్యస్థాపాకఅధ్యక్షులు పినపారాళ్ళ వంశీ, ఉపాధ్యక్షుడు పిల్లి శివశంకర్, ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి రమేష్, సభ్యులు, కాశీవిశ్వనాథ్, విజయ్, భవిత స్కూల్ ప్రిన్సిపాల్ రాజేష్, డైరెక్టర్ రాంబాబు, సాయిరాజ్, నాగార్జున, జాకీర్, వెంకటేష్, వీరాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.




## అధికారులు సమన్వయంతో పని చేయాలి

- ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు

**టీ మీడియా, అక్టోబర్ 7, నడిగూడెం :**

అధికారులు సమన్వయంతో పని చేయాలని మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు యాతాకుల జ్యోతి మధు బాబు అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి మండలంలోని ప్రజాప్రతితులు వివిధ శాఖ అధికారులు హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల అధికారులు ప్రజాప్రతినిధులతో సమన్వయంగా పనిచేయాలని సంబంధిత శాఖ అధికారులు ఆదేశించారు. సాగర్ ఎడమ కాలువకు సాగునీరు విడుదల చేయడం మూలంగా ఎడమ కాలువ కింద రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని దానికి సంబంధిత అధికారులు రైతులకు సక్రమంగా నీళ్లు అందే విధంగా చూడాలని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అల్పాహారము అందించడం అనేది ప్రభుత్వం తీసుకున్న హర్షించదగ్గ విషయమని దానిని అందరికీ మెనూ ప్రకారం అందేలా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలన్నారు, డెంగ్యూ జ్వరాలు అత్యధికంగా ప్రబలుతున్న దృష్ట్యా అన్ని గ్రామాలలో గృహ సందర్శనాలు ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు ద్వారా పరివేక్షించాలని సూచించారు కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో ఏం ఎర్రయ్య ఎంపీవు లింగారెడ్డి, సూపర్డెంట్ ఇమామ్, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, పాల్గొన్నారు.